తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
20 జనవరి 2025
పేజీలు : 08
Follow :

## ప్రజా సంక్షేమ పథకాలు

# అర్హులకు అందేలా చర్యలు

- ఎలాంటి వదంతులు నమ్మకూడదు
- అర్హులైన వారి డాటా సక్రమంగా నమోదు చెయ్యాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- దుగ్గొండి మండలంలో తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, జనవరి 19(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో సర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేందుకు సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ అన్నారు.సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను మిగతా 2లో..





## పోలీసులకు క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఓవరాల్ ఛాంఫియన్
- ముగిసిన పోలీసుల వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్

**వరంగల్ బ్యూరో, జనవరి 19 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో సిటి ఆర్మ్డ్ రిజర్వ విభాగం 125 పతకాలను గెలుచుకోని ఒవరాల్ చాంఫియన్ షిప్ సాధించగా, ఈస్ట్‌జోన్ 51, సెంట్రల్ జోన్ 50, వెస్ట్‌జోన్ 19, ఇతర విభాగాల జట్టు 21 పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 17వ తేది తారీకు నుండి మూడురోజుల పాటు హనుమకొండ జవహర్‌లాల్ నేహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వరంగల్ కమినరేట్ పోలీసుల క్రీడలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడల ముగింపు రోజైన నేడు నిర్వహించిన ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జట్టు, డిసిపి అధికారుల జట్ల మధ్య నిర్వహించిన టంగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించగా మిగతా 2లో..

# నేటి ప్రజావాణి రద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు ప్రతినిధి, జనవరి 19(జనంసాక్షి) :** అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన

# పాలకులను నిలదీయాలి

- గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని ఎండగట్టాలి
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి, జనవరి 19 (జనం సాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభూత కల్పనలు చెబుతూ మాయదారి మాటలతో కాలం వెళ్లదీస్తూ ప్రజలను మరొకసారి వంచించడానికి ప్రభుత్వ పథకాల పేరుతో ముందుకు వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వహించే గ్రామ సభల్లో ప్రజా ప్రభుత్వ పథకాలపై అమలు చేస్తున్న, విధానాలపై ఎండగట్టాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా సిబ్బంది మండల కేంద్రంలో టిఆర్ఎస్ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుల తీరుపై మాజీ ఎమ్మెల్యే వ్యక్తి పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ పాలన గ్రామ పంచాయతీల్లో జరగకుండా సచివాలయంలో జరుగుతుందని అర్హులైన వారిని ఎంపిక చేయకుండా, పథకాలలో క్లిష్టమైన నిబంధనలు పెడుతూ అర్హులకు మొండి చేయి చూపాలని చూస్తుందన్నారు. ప్రభుత్వం ఆత్మీయ భరోసా రైతు భరోసాపేట ప్రజలకు ప్రభుత్వంపై ఎలాంటి భరోసా లేకుండా నయవంచనకు గురిచేస్తుందన్నారు. ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన రైతు కూలీలందరికీ అమలు అయ్యేలా చూడాలని హితువు పలికారు. గుంట భూమీ ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం పై నిలదీయాలన్నారు. కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన రైతుల పక్షాన నిలవాలని తెలిపారు.గతంలో ఎగొట్టిన వానాకాలం రైతు బందు ఏమైందని నీలదీయాలని కోరారు.అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేపించేల చూడాలని తెలిపారు.కుల గణన కు సంబంధం లేకుండా అర్హులైన వారికి రేషన్ కార్డు లు అందేలా చూడాలి...ప్రజా పాలన దరఖాస్తులు, గతం లో దరఖాస్తు మిగతా 2లో..

## అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- గ్రామ సభలలో దరఖాస్తులు స్వీకరిస్తాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల /మొగుళ్ళపల్లి జనవరి 19 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం, లక్ష్మీపూర్ తండా, తిరుమలాపురం, మొగుళ్లపల్లి మండలం మొగుళ్లపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు జారీకి జరుగుతున్న క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని మిగతా 2లో..

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన పాలకులను నిలదీయాలి

చేసుకున్న రేషన్ కార్డు ల సంగతి ఎందని అడగండి...అని తెలిపారు.నిజమైన పేదలు, అర్హులైన వారిని గుర్తించి వారి పేర్లు వచ్చేట్టు లబ్ధిదారులుగా గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 400 రోజులు అయ్యింది. 100 రోజుల్లో 6 గ్యారంటీలు 420 హామీలు అనేమాట మోసమైందని అన్నారు.రాజకీయ కోటల్లో వాటాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీ మార్పులో భాగంగా వస్తే మేనిఫెస్టోలో పెట్టిన పథకాలు మాకందరికీ వస్తాయి అనే భావనతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మసిపూసి మారేడు కాయల మోసం చేస్తుందన్నారు. ఏమైనా గ్రామాల్లో వ్యక్తిగత కక్షలు లేపడం , పోలీసులను ఆయుధాలుగా మలుచుకోవడం, ప్రతిపక్ష పార్టీల మీద ఉసిగొల్పడం, తప్పుడు కేసులు బనాయించి అవమానపరచడం , ఇదేమిటి అని అడుగుతే అరాచకాలు సృష్టించడం తప్ప కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ వారి ఆలోచనా కానీ నడవడిక కానీ, పనితీరు గాని, అధికార పార్టీలో ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు.. ఏ గ్రామానికి ఏమి కావాలి నడుస్తున్న పనులను ఎందుకు ఆపాలి, తెచ్చిన నిధులను ఎందుకు దుర్వినియోగం చేయాలి, నిధులను ఎందుకు రద్దు పరచాలి, ప్రజాస్వామికంగా ఎందుకు వ్యవహరించాలే, ఏ గ్రామానికి ఏం కావాలో, ఏం కాకూడదో ఒక స్పష్టత ప్రజల నుంచి ఆ భావన ఆయనకు కలిగి ఉండాలి.అభిప్రాయం తీసుకోవాలని అన్నారు. సంవత్సరం ఎండాకాల పని దినాల్లో 20 పని దినాలటువంటి కండిషన్ కు శాస్త్రీయత ఏమిటో చెప్పు కొలమానం ఏమిటో చెప్పు. అని పాలకుల వైఖరికి ఎండగట్టారు.రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి అన్నారు, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో 6 లక్షల 47 వేల 500 వందల పై చిలుకు రేషన్ కార్డుల పంపిణీ చేశామన్నారు. లబ్ధిదారులను గ్రామాల్లో ఎంపిక చేయకుండా హైదరాబాద్ సచివాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటర్నెట్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి మొన్న కులగలన పేరుతో ఆ లిస్టు పంపించి విచారణ చేయమంటే అధికారులు భయం భయంగా తిరుగుతున్నారు ప్రజల నుండి ఏం నిరసన వస్తుంది అని. ఇవాళ మేము మీ అందరి ద్వారా నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా , 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు అంటే 5 రోజులపాటు నిర్వహించే గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గురించి , రేషన్ కార్డు గురించి , ప్రతి వ్యవసాయ కూలీకి 12, వేలు గురించి , దానితోపాటుగా రైతు భరోసా 15వేలు రూపాయలు ఇస్తానని మాట గురించి అన్ని గ్రామాల్లో కూడా గ్రామసభల్లో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యులు కావాలని అన్ని గ్రామ శాఖలు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , మీరు మీ గ్రామానికి షెడ్యూల్ ప్రకారంగా పనులు బందు పెట్టి మీ గ్రామసభలో భాగస్వామ్యులై వచ్చిన అధికారులను మీరు అడిగి ప్రశ్నించాలని , నిలదీయాలని , ఎమ్మెల్యే గ్రామసభలకు వస్తే మేనిఫెస్టో కాగితాలను చూపెట్టి ఆ గ్రామాల్లో ఉండబడిన ఇల్లులేని ప్రతి ఒక్కరికి , ఇల్లు అన్నారు ఇవాళ ఊరికి 5 , 10 ఇచ్చి తప్పించుకుంటున్నారు అని చెప్పి నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్ రావు ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు క్లస్టర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బాధ్యతలు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఉద్యోగం సాధించిన మండల యువతీ

**దస్తూరాబాద్ జనవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన విద్యుత్ సంస్థ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన మారావేణి రాధిక ఆ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం సాధించారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్పీడీసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్మారని తెలిపారు. ఆమె మాట్లాడుతూ నా కష్టానికి ప్రతి ఫలం దొరికిందని ఆమె తెలిపారు. నాకు ఉద్యోగం రావడానికి నా కుటుంబం చాలా సహకరించిందని ఆమె తెలిపారు.



## చల్లంగా చూడు తల్లి



**పెంచికల్‌పేట్, జనవరి 19 (జనంసాక్షి) :** మండలంలోని కొండపల్లి గ్రామంలో పోచమ్మ , వార్షికోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్, ఉపాసి. సంజీవ్ దంపతులు, ప్రత్యేక పూజలు, చేసి, దేవికి పట్టువస్త్రాలు, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 26 ప్రారంభించనున్న నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుంది . ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసాకు అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు కూలి.పనులు చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని, ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సర్వే నమోదు వివరాలు పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు హేమ, సునీత, చిట్యాల ఎంపీడీవో జయశ్రీ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రూప్ 4లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సన్మానం



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** గ్రూప్ 4 లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు ఆదివారం జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం భవనంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పోటీపడి ఉద్యోగం సాధించడం గొప్ప విషయం అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేకల మల్లన్న, బొబ్బిలి సుధాకర్, గంపల ప్రభాకర్, ఏరా సుధీర్, ముల్కల్ల రాజేశ్వర్,బేర దేవన్న, సూరం భగవాండ్లు, సింగరి అశోక్,దాసరి బాబన్న,బోండ్ల వెంకట స్వామి, పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, మలపతి సుభాష్,సంటి రవి,నేతుల గంగన్న, మేదరి స్వామి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు

## అర్హులకు అందేలా చర్యలు

అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వో రవి చంద్రారెడ్డి ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి క్లస్టరించారు గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయి

సిపి 2-1తో విజయం సాధించింది. అనంతరం ఈ క్రీడల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధినిర్వహణలో వుండే పోలీసులకు ఈ క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయని. ఈ క్రీడల్లో రాణించడం ద్వారా దేహదారుఢ్యంతో పాటు, ఆరోగ్య సమస్యలు దరిచేరవని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఇక్కడ ఏస్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ కనబరచారో అదే స్థాయిలో త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయిలో పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాలని పోలీస్ కమిషనర్ క్రీడాకారుకు సూచించారు.ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్‌సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ చేతన్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేసిన వాగ్ధారి గ్రామస్తులు



**నెరడిగొండ, జనవరి 19 (జనం సాక్షి) :** భక్తి శ్రద్ధలతో ముందుకు సాగి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని వాగ్ధారి గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో ఈనెల 20వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులజీ బాబా సిద్ధ మహాయోగ పీఠము 22వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని వాగ్దరి గ్రామస్తులు ఎమ్మెల్యే ని మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో నడవడానికి కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యేని కలసిన వారిలో సద్గురు శ్రీ పూలజీ బాబా పీఠం కమిటీ సభ్యులు పసపుల ఆడేలు గెడం గణపతి సోయం మారుతీ నాయకులు గుమ్మల మురళి రాథోడ్ గణేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ పేదలకు అండగా నిలుస్తుంది కాంగ్రెస్ పార్టీ

◆ టిపిసిసి సభ్యుడు రామనాథం



**నర్సంపేట, జనవరి 19 (జనంసాక్షి) :**నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ చదును చేయడం జరిగింది ఇట్టి విషయం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. దృష్టికి రాగా వారి సూచనల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్. ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణను ఆదివారం నాడు సందర్శించడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అరాచకం లేదు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం మరియు పట్టణంలో భూ దందాలు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని అన్నారు.పట్టణంలోని పాకాల రోడ్డు మరియు మల్లంపల్లి రోడ్డు అదే విధంగా నెక్కొండ రోడ్డుకు గల అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ గత పది సంవత్సరాల క్రితం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి ప్రస్తుతం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి అనేది నర్సంపేట ప్రజలు గమనిస్తున్నారు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు. నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే పెద్దలు కీర్తిశేషులు పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీకి 60 సంవత్స రాలు పేద ప్రజల అభివృద్ధి తన ఊపిరిగా రాజకీయం చేసిన చరిత్ర మా కుటుంబానిది అని అన్నారు సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర మా తాతయ్య పెండెం కట్టయ్య స్థాయికి మించి విమర్శలు చేస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద. సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, బీరం భరత్ రెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, ఇస్లావత్ వీరన్న, ఎదరబోయిన రాజేందర్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి స్నేహితుడిని కోల్పోయాను

◆ వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్



**వరంగల్ ఈస్ట్, జనవరి 19 (జనంసాక్షి) :**తోటి స్నేహితుడు అకాల మరణం గురించి తెలిసిన పదవ తరగతి వరకూ అందరూ ఒకేదగ్గర చదువుకున్న స్నేహితులు తమ స్నేహితుడి మరణానికి సంతాపసభ వరంగల్ లో ఏర్పాటు చేశారు. తోటి మిత్రుడు , గణిత అధ్యాపకులు నేరేడుపల్లి గ్రామ వాసి "నూనె రవీందర్" సంస్మరణ సమావేశం వరంగల్‌లోని ఐఎంఏ మెడికల్ హాల్లో ఏర్పాటు చేసిన నేరేడుపల్లి గ్రామ బాల్య మిత్రులు. ఎస్.ఎస్.సి 1991 బ్యాచ్ మిత్రులు, నేరేడుపల్లి గ్రామ పెద్దలు అందరూ పాల్గొని రవీందర్ తో తమకున్న జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ మాట్లాడుతూ, తన ఎస్ ఎస్ సి క్లాస్మేట్ రవీందర్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మంచి స్నేహితుడిని కోల్పోయాను అని, తనవంతు సహాయంగా రవీందర్ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. రవీందర్ గణితశాస్త్ర అధ్యాపకులు అయినప్పటికీ ఆర్థికంగా వెనుకబడి పోయినందున, వారి కూతుర్లు నీట్ ప్రిపేర్ అవుతున్నారని తెలుసుకొని, వారి విద్యాభ్యాసం కోసం అయ్యే ఖర్చు కూడా ఎస్.ఎస్.సి క్లాసుమేట్లు చేస్తారని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయుటకు నిర్ణయం తీసుకున్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రవీందర్ కుటుంబ సభ్యులు, ఎస్.ఎస్.సి 1991 బ్యాచ్ మిత్రులు వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, పల్లె నాగేశ్వర్ రావు, ముక్క వేణు, కందికొండ రాజేందర్, గాజర్ల రాజు, కూరాకుల సూరయ్య, రేణుకుంట్ల సురేష్, నారాయణస్వామి, రవి, ఎన్.రవి, రమణా రెడ్డి, గాజర్ల సదయ్య, గందే రాజేష్, రాజు, కర్రు ఓంకార్, శ్రీనివాస్, రాజమౌళి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 309వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం పేరు చెప్పుకోవడానికి ఇష్టపడని గుప్త దాత సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, చెందుపట్ల లింగమూర్తి, యండి యుసుఫ్, కేశబోయిన రఘు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘన సన్మానం



**బోథ్ జనవరి 19(జనంసాక్షి) :**మండల కేంద్రానికి చెందిన సొసైటీ డైరెక్టర్ చాట్ల ఉమేష్ ను బోథ్ మండల ప్రభుత్వ ఉపాధ్యాయుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు తన దృష్టికి తీసుకెళ్లినా వెంటనే స్పందించి సేవ చేయడం అభినందనీయం అని కొనియాడారు..కార్యక్రమంలో మండల విద్యాధికారి పోశెట్టి, ఉపాధ్యాయులు ప్రసాద్,శ్రీనివాస్,సత్యనారయణ, అమరేందర్,హనుమండ్లు,శంకర్, విజయ్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్‌బిఐ బ్యాంకులో మెగా ఇన్స్‌రెన్స్ డే

◆ చెన్నారావుపేట ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్



**చెన్నారావుపేట, జనవరి 19(జనంసాక్షి):** నేడు సోమవారం చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంకులో మెగా ఇన్స్ రెన్స్ డేను నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్ ఆదివారం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ నాయకులకు, రైతు మిత్రులకు తెలియజేయునది ఏమనగా నేడు 20వ తేదీన సోమవారం రోజు చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంకులో మెగా ఇన్సూరెన్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంవత్సరానికి రూ.2వేలు చెల్లించినట్లయితే ప్రమాద వశాత్తు ఏదైనా అంగవైకల్యం జరిగితే రూ. 20 లక్షలు, మరణం సంభవించినట్లయితే వారి కుటుంబ సభ్యుల నామినికి రూ. 40 లక్షల క్లెయిమ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ బిఐ అకౌంటు ఉన్నవాళ్లు వారి పేరున రూ. 2 వేలు చెల్లించి భీమా చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, లారీ డ్రైవర్స్, ఫోర్ వీలర్స్, టూ వీలర్స్ బైకులు నడిపే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎల్‌బి పేటలో అభివృద్ధి పనులకు భూమి పూజ

◆ వరి నాట్లు వేస్తున్న మహిళలతో ముచ్చట్లు ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ ,జనవరి, 19 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని భీమారం మండలంలో గల ఎల్ బి పేట గ్రామంలో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి భూమి పూజ చేశారు. అనంతరం ఎల్కేశ్వరం గ్రామంలో మడే మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో అతని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మద్దికల్ గ్రామ శివారులో పొలంలో వరి నాట్లు వేస్తున్న మహిళలతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ వారి సమస్యలను, ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో అమలవుతున్న తీరు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసంలి



**బోథ్, జనవరి 19(జనంసాక్షి) :**క్రీడలతో మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ అన్నారు.ఆదివారం పోచెర గ్రామములోనీ హనుమాన్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎల్ఏ కప్ తుది పోరు కార్యక్రమానికి హాజరు అయ్యారు. గెలుపొందిన, రన్నరప్ గా నిలిచిన జట్టు లకు నగదు మరియు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నారాయణ రెడ్డి,రాజారెడ్డి,రమణ,శమేందర్, సురేందర్, సదానందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా గోడిసెల మనోహర్



**బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :** బెల్లం పల్లి టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా గోడిసెల మనోహర్ (మణి) నియామకం అయ్యా రు. ఆదివారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ యువత రాజకీయంలో ముందుకు రావాలని, ఇంకా ముందు ముందు యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టౌన్ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలిభాయ్, టౌన్ యూత్ నాయకులు లడ్డు, శ్రీధర్, నవీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను హైదరాబాద్ లోని స్వగృహ ంలో ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొ మ్ము రాజన్న యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో ఉన్న సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు రాజన్న యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.

# ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం

◆ ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి ◆ తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ ◆ కోట గుళ్ళలో సాయి చైతన్య, కీర్తి దంపతుల ప్రత్యేక పూజలు





**గణపురం, జనవరి 19 (జనంసాక్షి):** వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయిలు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు, అనంతరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మానుకోట పాదయాత్రకు తరలిన ఉద్యమకారులు



**మల్హర్, జనవరి 19(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, టియూఎఫ్ ఫోరం తలపెట్టిన చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ పాదయాత్ర కార్యక్రమానికి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి తెలంగాణ ఉద్యమ కారులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న వైస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్ర కోసం మానుకోటకు వచ్చిన జగన్‌ను తెలంగాణవాదులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కాల్పులు జరపడంతో తెలంగాణ వాదులు రాళ్ళ దాడి చేసి ప్రతిఘటించిన పోరాట పటిమను చైతన్యాన్ని ఉద్యమ కారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేటి సమాజ దృష్టికి తెస్తూ మానుకోట రాళ్ళ ను ముద్దాడాలనే రాష్ట్ర కమిటీ పిలుపుతో తరలివెళ్లినట్లు ఉద్యమ కారులు తెలిపారు. ఉద్యమ కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యుబోద్దిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మల్హర్‌రావు మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, ఉద్యమ కారులు ఆకుల సదానందం, ఎండి అక్రమోద్దిన్, హుస్సేన్ మీయా, బోనగిరి చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే డప్పుల ప్రజా ప్రదర్శనను విజయవంతం చేయాలి

◆ ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర రవీందర్ మాదిగ




**చెన్నారావుపేట, జనవరి 19 (జనంసాక్షి):** నేడు సోమవారం నిర్వహించే డప్పుల ప్రజా ప్రదర్శనను విజయవంతం చేయాలని చెన్నారావుపేట ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర రవీందర్ మాదిగ అన్నారు.ఆదివారం ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ బొమ్మ వద్ద డప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం డప్పు కళాకారుల డివిజన్ అధ్యక్షులు అబ్బదాసి యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నేడు సోమవారం వరంగల్, హనుమకొండ జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పుల ప్రజా ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందన్నారు. డప్పుల ప్రజాప్రదర్శనకు ముఖ్య అతిథులుగా దండోరా దళపతి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలోని మండలాలకు చెందిన ఎంఆర్ పిఎస్, ఎంఎస్ పి డప్పు కళాకారులు, కవులు, గాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు, గ్రామ కుల పెద్దలు చిలపాక పెద్ద యాకయ్య, బాబు, బొమ్మెర కొమ్మాలు, నమిండ్ల అనిల్, గూడెల్లి రాజు, ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షులు జన్ను రవి, గ్రామ అధ్యక్షులు బరుపట్ల వీరేశం, ప్రధాన కార్యదర్శి చిలపాక ప్రవీణ్, ఉపాధ్యక్షులు వెలదొండ మధుకర్, జై భీమ్ అధ్యక్షులు నమిండ్ల సుమన్, పవన్, బొమ్మెర సతీష్, బరుపట్ల అఖిల్, మహేందర్, చిలపాక రాజు, గుడి నాగరాజు, మేకల అశోక్, యాకయ్య, గూడెల్లి రవి,పాల్గొన్నారు.

# యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ



**బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :**బెల్లంపల్లి మండలం చిన్న బూద గ్రామంలో ఆదివారం తోడే వంశీకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ప్రవాస భారతీయుడు వంశీకృష్ణ సోదరుడు వెంకట కృష్ణా రెడ్డి సౌజన్యంతో వంశీకృష్ణ జ్ఞాపకార్థం క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్ తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడా సాధన చేసి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును కాపాడుకోవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో చిన్న బూద మాజీ ఎంపీటీసీ వెంబడి సురేష్, బెల్లంపల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముత్తే నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముత్య మురళి, గ్రామ యువత పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేత

◆ దుద్దిల్ల శ్రీను బాబు



**మల్హర్, జనవరి 19(జనంసాక్షి) :**భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కిషన్ రావు పల్లి గ్రామములో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన దుద్దిల్ల శ్రీను బాబు.అనంతరం శ్రీను బాబు మాట్లాడుచూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందిఅన్నారు.అందరూ సాధ్యమైనంత వరకు ఎ క్రీడలోనైన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ వచ్చి అని తెలిపారు. యువకులు కేవలం చదువుతూనే కాకుండా క్రీడా రంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, మాజీ ఎంపిపి మాలహల్ రావు, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన కోడూరు



**బచ్చన్నపేట, జనవరి 19 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గోనెగాళ్ళ మాతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆదివారం ఇంటికి వచ్చిన ఆమెను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. కూలి పని చేస్తూ జీవిస్తున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు మాతమ్మ కుటుంబ సభ్యులు. గ్రామస్తులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ వడ్ల నరసింహ చారి. చెవిటి సోమయ్య. చెవిటి శ్రీకాంత్.పారుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# చలో మానుకోటకు తరలిన టియూఎఫ్ నాయకులు



**భూపాలపల్లి, జనవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు టియూఎఫ్ ఫోరం తలపెట్టిన చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ పాదయాత్ర కార్యక్రమానికి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి తెలంగాణ ఉద్యమ కారులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ కు వ్యతిరేకంగా ఉన్న వైస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్ర కోసం మానుకోటకు వచ్చిన జగన్‌ను తెలంగాణవాదులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కాల్పులు జరపడం తో తెలంగాణ వాదులు రాళ్ళ దాడి చేసి ప్రతిఘటించిన పోరాట పటిమను చైతన్యాన్ని ఉద్యమ కారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేటి సమాజ దృష్టికి తెస్తూ మానుకోట రాళ్ళ ను ముద్దాడాలనే రాష్ట్ర కమిటీ పిలుపుతో తరలివెళ్లినట్లు ఉద్యమ కారులు తెలిపారు. ఉద్యమ కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యుబోద్దిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మల్హర్‌రావు మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, ఉద్యమ కారులు ఆకుల సదానందం, ఎండి అక్రమోద్దిన్, హుస్సేన్ మీయా, బోనగిరి చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :**బెలంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పూల మాలలు వేసి, శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అంటే సూరిబాబు, సూరిబాబు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో ఎన్నో అక్రమ కేసులు, అవమానాలు, అవహేళనలు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతం కోసం బెల్లంపల్లి పట్టణంలో పార్టీని బ్రతికించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ బండి రాము, నాయకులు నయిం, దుర్గం గోపాల్, రాజు బ్రహ్మం, కంకటి శ్రీనివాస్, ముక్త రాజన్న, ఎలగందుల వెంకటేష్, యువ నాయకురాలు ముత్తమళ్ళ కావ్యజ్యోతి, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతులై గర్జిద్దాం

◆ **ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి**



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 19 , (జనంసాక్షి) :**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో వేల గొంతులు – లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన జరగబో తున్నదని మందకృష్ణమాదిగ పిలుపునందుకొని ధరణి దద్దరిల్లేలా దండోరెద్దాం మండే మాదిగల గుండె చప్పుడు వినిపిద్దామని హైదరాబాద్కు ప్రతి వ్యక్తి డప్పుతో తరలిరావాలని జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ జెడ్పిటిసి మారపాక రవి మాదిగ, రాష్ట్ర నాయకులు ఇల్లందుల సుదర్శన్ మాదిగ,తాటికొండ సురేష్, కలకోల యాదగిరి, గాదెపాక అయోధ్య, గుర్రం యాద గిరి, సింగపురం దయాకర్, సింగపురం జగన్, గాదె పృద్వి,రడపాక సుదర్శన్,ఎడ్ల వెంకటస్వామి పిలుపు నిచ్చారు. డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహాని పూలమాలలువేసి అక్కడి నుండి గాంధీచౌరస్తామీదుగా ఎంపీడీవోకార్యాలయం ముందు గల బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వరకు డప్పు చప్పు ళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ వెయ్యిగొంతులు లక్ష డప్పులతో మాదిగలు ఉప్పెనెల తరలిరావాలని అన్నారు. ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు.మాదిగలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సీఎం మాలల ఒత్తిడితో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు అనుకూలంగా ప్రభు త్వానికి లేఖలు రాశారని, డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో మాదిగలు రాజకీయ పార్టీలకతీతంగా అందరూ కలిసివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలది ధర్మపోరాటం అని, మాలలది అధర్మ పోరాటం అని అన్నారు. మాది గల సత్తా చూపించడం కోసమే మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమా వేశం మాజీ జెడ్పిటిసి మారపాక రవి అధ్యక్షతన జరి గింది. ఈకార్యక్రమంలో చింత శ్రీనివాస్, చింత జగదీష్, కుమార్, గుర్రం నవీన్, గుండె మల్లేష్, గోవింద్ అశోక్, నాగరాజు, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన మల్కాపూర్ రైతులు

◆ **దేవాదుల గేట్ వాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని వినతి**



**స్టేషన్ ఘన్పూర్, జనవరి 19, (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి దేవా దుల పైప్ లైన్ గేట్ వాల్ ద్వారా సాగు నీరు అందించాలని కోరుతూ హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మల్కాపూర్కు చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, మాజీ సర్పంచులు బుచ్చిరెడ్డి, కొంగర రవి, రైతులు మల్లారెడ్డి, పుల్ల రవి, కనకం వెంకటయ్య,కుమార్ ,చింతల రవి తదితర రైతులు ఆదివారం రోజున ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మసాగర్ నుండి మల్లన్న గండి రిజర్వాయర్ కు పోవు దేవాదుల పెద్దపైప్ లైన్ ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదని తెలిపా రు. ఈ పైప్ లైన్ ఓపె న్ చేసినచో 49వ నెంబర్ గేట్ వాల్ ద్వారా మల్కాపూర్ గ్రామంలోని ఎస్సీ కుంట ను నీటిద్వారా నింపినచో దీనిద్వారా మూడు కుంటలను, ఒక పెద్ద చెరువును నీటితో నింపవచ్చని కడియం కు తెలిపారు. దేవాదుల పైప్ లైన్ గేట్ వాల్ ద్వారా సాగు నీరు అందించాలని కోరగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించి సాగునీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో మల్కాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్కు మద్దతు



**వరంగల్ ఈస్ట్, జనవరి 19 (జనంసాక్షి) :**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్కు తెలంగాణ ఆర్ట్ ఫిజికల్ వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈరోజు ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి జాక్టో అభ్యర్థిగా ఎంపిక చేయబడ్డ పూల రవీందర్ ఎక్స్ ఎమ్మెల్సీ కి అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కలువల కమలాకర్ గారు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు వరంగల్లో జరిగిన సమావేశంలో కమలాకర్ ఇట్టి విషయాన్ని తెలుపుతూ పూల రవీందర్ కి మద్దతు లేఖ అందించారు అలాగే వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ లందరూ కూడా పూల రవీందర్ గారి అభ్యర్థిత్వానికి ఇతర ఉపాధ్యాయుల సహకారం మద్దతు కూడగడతామని మద్దతు తెలిపారు. అలాగే సమగ్ర శిక్ష పథకం లో భాగంగా పనిచేస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లకు వారికి సంబంధించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి, వారికి తగిన ఉద్యోగ భద్రతతో పాటు ,సమాన పనికి సమాన వేతనం లభింప చేయడానికి ఎక్స్ ఎమ్మెల్సీ అయిన శ్రీ పూల రవీందర్ గారు కృషి చేస్తానని ఇందుకోసం ఎలాంటి దీక్షకైనా తాను సిద్ధమని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆర్ట్ ఫిజికల్ వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ శ్రీ పూల రవీందర్ గారి అభ్యర్థిత్వాన్ని సంపూర్ణంగా మద్దతు ఇస్తూ స్వాగతిస్తున్నామని కమలాకర్ తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కరుణబీసీ టీచర్స్ అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులు తుమ్మ తిరుపతి ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేష్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కాసుల శైలేంద్ర కుమార్ ఉభయ జిల్లాల ఆర్థిక కార్యదర్శులు అయిన అలుగునూర్ సమ్మయ్య తౌటం భాస్కర్ మరియు ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ల బృందము పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, జనవరి ,19 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో జనం సాక్షి క్యాలెండర్ను ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పత్రి కలనేవి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి పత్రికల ద్వారా తెలుపుతూ వారధిగా వాస్తవాలను ప్రచురి ంచినప్పుడు మాత్రమే ప్రజాదరణ పొందుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యద్దేచ్చగా కల్తీ తెల్లకల్లు ఎక్కడ పడితే అక్కడ ఆరోగ్యానికి చిల్లు



**నెరడిగొండ జనవరి19(జనంసాక్షి):** మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు సమీపంలోని వాగ్దరి గ్రామానికి వెళ్లే రహదారిపై తెల్లకల్లు అమ్ముతున్నట్లు ఆదివారం రోజున జనంసాక్షి దృష్టికి వచ్చింది. తెల్లకల్లు డిమాండ్ మేరకు ఉత్పత్తి ఈత తాటిచెట్లు లేకపోవడంతో కల్తీకల్లు మాఫియా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని ఎక్కడ పడితే అక్కడ యద్దేచ్చగా అమ్ముకుంటున్నారు.ఆబ్కారీ అధికారులు ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన ఆబ్కారీ అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని కల్తీ తెల్లకల్లు మాఫియా రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న తెల్లకల్లును తాగుతున్న అమాయక యువకులు కూలీలు పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.కల్తీకల్లు తయారు చేసి ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న కల్తీకల్లు మాఫియాపై ఉక్కుపాదం మోపాల్సిన బాధ్యత ఆబ్కారీ శాఖపై ఉండగా వారికి అండగా నిలుస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అన్నారం షరీఫ్ దర్గాకు కొత్త పవన్ కుమార్ బీరువా బహూకరణ



**పర్వతగిరి, జనవరి 19: (జనంసాక్షి) :**పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో గల యాకుబ్ షావలి దర్గా కు పర్వతగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయినవోలు దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్ కుటుంబ సభ్యులు కొత్త పవన్ కుమార్ బీరువాను బహూకరించారు. పూర్ణచందర్ మాట్లాడుతూ యాకుబ్ షా వలి ఆశీస్సులు తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని యాకుబ్ షా వలి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరి మొక్కులు తీర్చే వారిని ఈ దర్గాకు చాలా ప్రతిష్ట ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మత పెద్దలు ,నాయకులు తధాతరులు పాల్గొన్నారు.

# వివేకానంద పరపతి సంఘం అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్



**పర్వతగిరి, జనవరి 19: (జనంసాక్షి) :**పర్వతగిరి మండల కేంద్రంలో వివేకానంద పరపతి సంఘం 12వ వార్షికోత్సవ సమావేశంలో పర్వతగిరి మండల వ్యవసాయ మార్కెట్ పరిధిలో నిర్వహించగా ఈ వార్షికోత్సవ సందర్భంగా 12 సంవత్సరాలు పూర్తి చేసిన వార్షిక నివేదికలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్, ఉపాధ్యక్షులుగా బైరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా జంగ ప్రసాద్ ,సహాయ కార్యదర్శిగా వన్నాల రాజశేఖర్, కోశాధికారిగా కూసం ప్రవీణ్, ఆర్గనైజర్ గా పుల్లూరి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముక్కెర సుధాకర్ మాట్లాడుతూ మన పరపతి సంఘం ఉన్నతికి సభ్యుల అవసరానికి పాటు పడతానని,సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు. వార్షిక నికర ఆదాయం 24 లక్షలు దాటిన సందర్భంగా కమిటీని అభినందించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎర్రబెల్లి హరికుమార్, కమిటీ వ్యవస్థాపకులు జంగ వీరమల్లు, మధ్యబోయిన సంతోష్, నీరటి ఉపేందర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ల బిసిఏ డిమాండ్కు మంద కృష్ణ మద్దతు కోరిన మెపా



**చెన్నారావుపేట, జనవరి 19 (జనంసాక్షి):** ముదిరాజుల చిరకాల డిమాండ్ బిసి–డి నుంచి బిసి– ఏ మార్పు పై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించారు. ఆదివారం ఓ ప్రత్యేక కార్యక్రమంపై హనుమకొండకు వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసి యేషన్) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సామాజిక రాజకీయ అంశాల పై చర్చించారు.అనంతరం ముదిరాజుల చిరకాల డిమాండ్ అయినటువంటి బిసి–డి నుంచి బిసిఏ మార్పుపై చర్చించగా మందకృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో అధికంగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గంలో వెనుకబడిన కుటుంబాలకు, ప్రజలకు న్యాయం జరగాలంటే బిసిడి నుంచి బిసిఏ మార్పు తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ముదిరాజుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని పులి దేవేందర్ ముదిరాజ్ మందకృష్ణను కోరారు. దీనిపై స్పందించిన మందకృష్ణ మాదిగ ముదిరాజుల బిసిఏ డిమాండ్కు తమ సహకారం ఉంటుందని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మెపా రాష్ట్ర కమిటీ పక్షాన మంద కృష్ణ మాదిగ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటిలోగా క్షేత్రస్థాయి సర్వే పరిశీలనను పూర్తిచేయాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



స్టేషన్ ఘన్పూర్, జనవరి 19 , (జనంసాక్షి) :నేడు 20 సోమవారం లోగా క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ను పూర్తిచేయాలని జనగాం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని శివునిపల్లి, చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డు లు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన సర్వే ప్రక్రియను జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రోహిత్ సింగ్ సర్వే బృందాలు వివిధ సంక్షేమ పథకాల అమలు కొరకు లబ్ధిదారులను గుర్తించేందుకు అవలంబిస్తున్న ప్రభుత్వ విధివిధానాలను, సేకరిస్తున్న సమాచారాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే గ్రామ పంచాయతీ శివార్లలోగల ఆయా సర్వే నంబర్లలోని రైతులకుసంబంధించిన పట్టా భూములు, అసైన్డ్ స్థలాల వివరాల గురించి అధికారులను ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబాల వివరాలను ఫార్మ్ లలో స్పష్టంగా నమోదు చేయాలని, సూచించారు. ఈ పరిశీలనను వేగవంతం చేసి, నిర్ణీత గడువు (నేటి) లోపు అర్హుల ఎంపిక సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు.ఈపరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, ఎంపిడిఓ విజయశ్రీ, శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సరస్వతి, ఎంపీఓ నర్సింగరావు, ఆర్ఐ శ్రీకాంత్, శివునిపెల్లి గ్రామ పంచాయతీ ఈవో తిరునగరి శ్రీకాంత్, ఏవో చంద్రన్ కుమార్, ఏఈఓ ఈశ్వరి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గోవిందరావుపేట,(జనంసాక్షి) :మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ ,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. విద్యార్థి దశ నుండి ఇప్పటి వరకు స్థిరపడిన విధానము కుటుంబ నేపథ్యము తదితర అంశాలను ఒకరినొకరు చెప్పుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యా బోధనలు నేర్పిన గురువులు శ్రీనివాసరావు ,వీరయ్య ,వెంకటరెడ్డి ,మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ప్రధానోపాధ్యాయులు ,సోమారెడ్డి ,అటెండర్లు రామదాసు ,షరీఫ్ ,వెంకటయ్య లను ఘనంగా సత్కరించారు , ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన ,గుత్తికొండప్రసాద్ ,పాలడుగు కిషోర్ ,పల్లేపాటి సమ్మిరెడ్డి ను ,ఘనంగా సత్కరించారు , ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అనగం సురేష్ , పాడియా గాంగు , రంజాన్ ,గార్ల ను అభినందించారు , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయబావులకు త్రీఫేస్ కరెంట్ కట్

◆ ఎండుతున్న మొక్కజొన్న పంటలు ◆ ఆందోళనలో కాల్ నాయక్ తండ రైతన్నలు





చెన్నారావుపేట, జనవరి 19 (జనంసాక్షి): వ్యవసాయ బావులకు విద్యుత్ అధికారులు త్రీఫేస్ కరెంటు సరఫరాను నిలిపివేయడంతో సాగునీరు అందక మొక్కజొన్న పంటలు ఎండిపోతున్న సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే. కాల్ నాయక్ తండ గ్రామంలో వ్యవసాయ బావులకు సరఫరా అయ్యే త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాను విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు గత రెండు రోజుల క్రితం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో వ్యవసాయ బావుల కింద రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలకు సాగునీరందక పోవడంతో పంటలు మొత్తం ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక కొంతమంది రైతులు వరి పంటలు సాగు చేసుకోవడానికి వ్యవసాయ బావుల ద్వారా సాగునీళ్లు పెట్టుకుందామంటే విద్యుత్ సరఫరా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్తు లైన్ మెన్ రాంచందర్, జూనియర్ లైన్ మెన్ ప్రవీణ్ లను అడిగితే విద్యుత్ బిల్లులు చెల్లించేంత వరకు విద్యుత్ సరఫరాను ఇవ్వమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లిస్తాము తండాకు రమ్మని చెబితే రావడంలేదని మీరే ఉప్పరపల్లి సబ్ స్టేషన్ వద్దకు వచ్చి విద్యుత్ బిల్లులు చెల్లించాలని చెబుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి మొక్కజొన్న పంటలు ఎండిపోకుండా కాపాడాలని అలాగే వరి నాట్లు వేసుకునే విధంగా సహకరించాలని రైతులు గుగులోతు నరేష్, బాదావత్ భద్రు, బానోతు రమేష్, అంగోతు గోవింద్, గుగులోతు నరసింహా, స్వామి, బానోతు సార్కు, భూక్యా శ్రీను, బానోతు జంపన్న, తదితరులు కోరుతున్నారు.

# దామరకుంటలో ఉచిత కంటి వైద్య శిబిరం




కాటారం, జనవరి 19(జనంసాక్షి) :కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 122 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సుమారు 78 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికుల అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్, పొనగంటి రవితేజ, మోతె నారాయణ, కోడిపెల్లి సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బెల్లంపల్లి, జనవరి 19, (జనంసాక్షి) :బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం 1998- 1999 విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. తాము చదివిన పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి సంగతులు, అప్పుడు ఆడిన ఆటలు, పాటలు నెమరు వేసుకున్నారు. ఇప్పుడు ఎవరెవరు ఏమేం చేస్తున్నారు, ఎలా ఉన్నారో మంచి చెడ్డలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆనందపు శ్యామన్న, పాల్తె శ్రీనివాస్, కామెర సురేష్, సింహాచలం నాగరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా ఉండాలి

◆ నిష్పక్షపాతంగా వార్తా కథనాలు రావాలి ◆ పత్రికలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి ◆ ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య పత్రిక ముందంజ తెలంగాణ ◆ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య
◆ కోటగుళ్ళ ఆలయ ప్రాంగణంలో సూర్య పత్రిక 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



గణపురం, జనవరి 19 (జనంసాక్షి):ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా ఉండాలని నిష్పక్షపాతంగా వార్తా కథనాలు రావాలని పత్రికలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ల ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్ల ఆధ్వర్యంలో సూర్య పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరీలను సాయి చైతన్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయి చైతన్య మాట్లాడుతూ సమస్యల వెలికితీతలో పత్రికలు వారధులుగా పనిచేస్తాయని, పాత్రికేయులు నిస్వార్థంగా, స్వేచ్ఛగా, నిజాయితీగా పనిచేయాలని, పాత్రికేయులు సమస్యలను పరిష్కార దిశగా వార్తా సేకరణ విధానం ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్యాపత్రిక ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, బాలాజీ నవీన్ నల్లగొండ రాజు,జిల్లా రిపోర్టర్లు సదానందం, రాజ కొమురయ్య, ఇంతియాజ్, సుధాకర్, గొర్రె ఎల్లయ్య, స్వరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల, జనవరి 19 (జనంసాక్షి) : మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, కుమార్తె నవ్య ఆత్మహత్య చేసుకుని మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన ముస్నాపురి లక్ష్మి, పెరుమాండ్ల జగన్, జూకల్ గ్రామానికి చెందిన మొలుగూరి సారమ్మ, చిదురాల వెంకట్ రెడ్డి కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, మండల నాయకులు ఏరుకొండ రాజేందర్, పుట్టపాక మహేందర్, జంబుల తిరుపతి ,జంబుల చంద్రమౌళి, స్వామి దాస్, ఆనంద్ రెడ్డి, కొడారి రవి, స్వామి, పిట్ట సురేష్, రమణాచారి, దామెర రాజు, పెరుమండ్ల రవీందర్, ఆరె పెల్లి సమ్మయ్య, చేరి రవీందర్, ఏలేటి రాజు,, ముస్నాపురి రవీందర్ ఉప్పుల తిరుపతి ,మధ్రి నరేష్ ,అన్న శ్రీను, తాటిపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పొదుపును అలవర్చుకోవాలి

◆ సూర్యోదయ శ్రమ శక్తి సంఘం అధ్యక్షులు జన్ను నరేష్



చెన్నారావుపేట, జనవరి 19 (జనంసాక్షి): ప్రతి ఒక్కరు పొదుపును అలవర్చుకోవాలని సూర్యోదయ శ్రమ శక్తి సంఘం అధ్యక్షులు జన్ను నరేష్ అన్నారు. ఆదివారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సూర్యోదయ శ్రమ శక్తి సంఘం 16వ వార్షిక నివేదిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక నివేదిక సభను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంఘంలో అప్పుగా తీసుకున్న డబ్బులను ఎప్పటికప్పుడు చెల్లిస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు రవికుమార్, పాలకవర్గ సభ్యులు రామ్మోహన్, రాములు, రఘు, స్వామి, సందీప్, సంఘ సభ్యులు బిక్షపతి, రమేష్, తిరుపతి, యాకయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ గ్రామసభలకు తప్పక హాజరవ్వాలి : ఎంపీడీవో బద్రు నాయక్

**మంగపేట, జనవరి 19(జనంసాక్షి) :**మండలంలోని 25 గ్రామపంచాయతీ లలో ఈ నెల 21 నుండి 24 వరకు కొత్త రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల అమలుకు గ్రామసభలను నిర్వహించి గ్రామసభల ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో భద్రు నాయక్ తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేసిన సమయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డుల కొరకు ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల సమగ్ర కుటు ంబ సర్వేలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయడం జరిగింది అని తెలిపారు.



ఈ లబ్ధిదారుల ఎంపిక కొరకై ఈ నెల 16 నుంచి 20 వరకు మండల అధికారుల ఆధ్వర్యంలో రెండో సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి లబ్ది దారులను ఎంపిక చేశామని, వారి ఎంపికకు సంబంధించి ఈ నెల 21 నుంచి 24 వరకు మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో భద్రు నాయక్ తెలిపారు. గ్రామసభలు జరిగే తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సభలకు హాజరై లబ్ది దారుల ఎంపికకు సహకరించాలని కోరారు. గ్రామ సభలు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల, రైతుభరోసా లబ్దిదారుల ఎంపిక నితంతర ప్రక్రియగా ఉంటుందని అలాగే ప్రజ లెవరు ఎటువంటి అసత్యపు ప్రచారాలను నమ్మకూడదని తెలిపారు.

## సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- భూపాలపల్లి ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి, జనవరి 19 (జనంసాక్షి):**భూపాలపల్లి ఏరియా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పరిసర ప్రభావిత గ్రామం నగరంపల్లి లోని స్థానిక పాఠశాలలో ఉచిత మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి ఏరియా జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన క్యాంపును గ్రామస్తులు ఉపయోగించుకోవాలని కోరారు, ఉపయోగించుకొని ముందు ముందు ఎలాంటి ప్రమాదకర రోగాలు రాకుండా చూసుకోవడానికి ఉపయోగపడుతుందని అత్యాధునిక పద్ధతిలో 2డి ఈకో, అల్ట్రా సౌండ్ రోగనిర్ధారక పరీక్షలు చేపించుకొని అవసరమైతే సింగరేణిలో వారికి వైద్యం అందించాలని కోరారు. ఈ పాఠశాలకు 450000 ఖర్చు చేసి పాఠశాలకు కావలసిన గేటు, వంటశాల, ప్రహరీ గోడ, పెయింటింగ్ ,కంప్యూటర్స్ ,లాంటి సదుపాయాలు ఏర్పాటు చేశామని జిఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



ఏరియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంఈఓ రవి, సింగరేణి అధికారులు పర్సనల్ మేనేజర్ మారుతి , ఐఈడి జ్యోతి, డీజీఎం రవికుమార్, గని మేనేజర్ భాను ప్రసాద్, వెంకటరామిరెడ్డి, ఎస్ఓ టు జిఎం కవీంద్ర , బిక్షమయ్య, సింగరేణి డాక్టర్లు అన్ని యూనియన్ల నాయకులు, నగరంపల్లి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో నగరంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గణపురం, జనవరి 19 (జనంసాక్షి):**సింగరేణి ప్రభావిత గ్రామమైన నగరంపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ACMO డాక్టర్ పద్మజ గారు, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, MPDO ఎల్ భాస్కర్ ,MEO ఉప్పలయ్య , పర్సనల్ మేనేజర్ వి కె మారుతి , ఏజిఎం ఐఈడి శ్రీ జ్యోతి డిజిఎం సివిల్ శ్రీ రవి కుమార్ ,ఒసి త్రీ గనీ మేనేజర్ భాను ప్రసాద్ AITUC నాయకులు విజేందర్ , INTUC నాయకులు మధుకర్ రెడ్డి సింగరేణి CMOAI ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి , సింగరేణి ఎస్ఓటు జిఎం, ఎస్ రవీంద్ర , ఓసిపి త్రీ ప్రాజెక్టు ఆఫీసర్ బిక్షమయ్య , సింగరేణి డాక్టర్లు , సిబ్బంది, నగరంపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి19 (జనంసాక్షి) :**పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు .ఆదివారం నాడు మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయకనిధి (సియంఆర్ఎఫ్) చెక్కులు అందజేశారు .106 మంది లబ్దిదారులకు 32,38,500/- రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, వైస్ చైర్మన్ మహేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు , వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు



**ములుగు ప్రతినిధి,జనవరి 19(జనంసాక్షి):**జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో గణితశాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు నూనె రవీందర్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. 1999-2001 విద్యా సంవత్సరంలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఉపాధ్యాయుడు నూనె రవీందర్ వారి స్వగృహంలో కుటుంబ సభ్యులకు 1,85, 000/- ఆర్థిక సహాయం అందించారు. విద్యా బుద్దులు నేర్పించిన గురువు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పూర్వ విద్యార్థుల పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ప్రైవేటు కళాశాలలో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించిన గురువు ఆర్థిక స్థోమతను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి వంతు సహాయం చేయడం పలువురు అభినందించారు. వివిధ వృత్తులలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు సంఘటితమై వారి వంతు సహాయం కుటుంబానికి అందించడం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఆ కళాశాల కరస్పాండెంట్ సాంబయ్య, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యాసాగర్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాసం రాజ్ కుమార్, వంగల వేణు, మహమ్మద్ చాంద్ పాష, రఫిక్, సంతోష్, ప్రభాకర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఓసి త్రీలో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషాకు ఆర్థిక సహాయం



**గణపురం , జనవరి 19 (జనంసాక్షి):** గణపురం మండల కేంద్రానికి చెందిన ఓసి త్రీలో ఇటీవల వాల్వో ట్రక్ యాక్సిడెంట్లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషాకు ఓసి త్రీలో పనిచేసే మూడు షిఫ్టు ట్రక్ డ్రైవర్లు అందరు కలిసి 86000/- వేల రూపాయలు ఓసి త్రీ యూనియన్ నాయకులు ట్రక్ డ్రైవర్స్ అందరూ కలిసి అన్వర్ పాషా స్వగృహం గణపురంలో వారి ఇంటివద్దకు వెళ్లి భార్య యాకుభి కుమారులు అసిన్, ఆరిన్ లకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోఓసి త్రీ యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య, రవి,దేవేందర్, బా లకృష్ణ ,సురేందర్, అశోక్, శశి కుమార్, సతీష్ ,సందీప్ ,సురేష్, కుమార్ రెడ్డి, యాకుబ్ ,ఉపేందర్, దీపక్ పటేల్ తదితరులు పాల్గున్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులు జారీ

**మహదేవపూర్, జనవరి 19 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టుతున్న కొత్త రేషన్ కార్డులు ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనేఉటుందని మహదేవపూర్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో కుటుంబ ఇంటింటి సర్వేలు రేషన్ కార్డు లేదు అని పెట్టుకున్న 728 మందితో కూడిన లిస్టును అంత మూడు రోజులుగా వెరిఫికేషన్ టీం క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందని మరో 931 అడిషనల్ లిస్టులో ఉన్న నూతన సభ్యులకు చేర్చడానికికూడ వెరిఫికేషన్ టీం పరిశీలన చేయడం జరుగుతుందని అర్హులైన వారుపై రెండు జాబితాలో లేకపోయినా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీల మధ్య జరగబోయే గ్రామ సభలో దరఖాస్తులుచేసుకోవాలని అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తాసిల్దార్ అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం స్వాధీనం

- 160 కిలోల బెల్లం, స్కూటీ సీజ్: గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి



**కొత్తగూడ, జనవరి 19 (జనంసాక్షి) :**గుడుంబాను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలంలోని బ్రహ్మం గారి గుడి తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి ఒక స్కూటీ ని 5 లీటర్ల నాటు సారాయి, 160 కిలోల బెల్లం, 20 కిలోల పట్టికను సీజ్ చేయటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ .భిక్షపతి తెలిపారు.ఈ దాడులలో ఒకరిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిదంగా గూడూరు మండలం గోవిందపురంలో సారా కేంద్రాలపై దాడులు నిర్వహించి 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఈ దాడులలో గూడూరు గూడూరు ఎస్ ఐ రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**నల్లబెల్లి, జనవరి 19 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ఆదివారం మండలంలోని నంది గామ, రంగాపురం గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందారాజన్, ఎంపీడీవో నరసింహమూర్తి, తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీఓ రవి, ఏవో, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సర్వే తీరుపై సమీక్ష



**పర్వతగిరి, జనవరి 19 (జనంసాక్షి) :**వరంగల్ జిల్లా పర్వతగిరి ఎంపీడీవో ఆఫీసులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న లిరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులి పథకాల సర్వే తీరుపై మండలంలోని 7 ఆఫీసర్ టీం లీడర్స్ తో సమీక్ష సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ కల్పన, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏవో ప్రశాంత్, ఎంపీ ఓ శ్రీనివాస్ తదితరులు.

# కృతిమ ఎరువులు వద్దు సేంద్రియ వ్యవసాయం ముద్దు

◆ రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్ యాదవ్



**లక్షేటిపేట,జనవరి19 (జనంసాక్షి) :** రైతు సంక్షేమ సేవా సంఘం గత సంవత్సరం నుండి రైతులకు ఎన్నో రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ రైతుల కోసం మేము సైతం అంటూ రైతులకు అందరం అండగా నిలుద్దాం అనే నినాదంతో భావిత రాలకు ఉజ్వల బంగారు బాటలు వేస్తూ ప్రకృతిని ప్రజలను కాపాడుకో వాలనే సంకల్పంతో రైతు సంక్షేమ సేవా సంఘం నెలకొల్పడం జరిగింది. ఇందులో భాగంగానే రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కిరణ్ యాదవ్‌ను నియమిస్తూ నియామక పత్రాలను హైదరాబాదులో రైతు సంక్షేమ సేవా సంఘం కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొగిలి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ మన పూర్వీకులు వ్యవసాయ సాగుకు ఎలాంటి పద్ధతులు పాటించారో ప్రస్తుతం రైతులకు తెలియజేసేటటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని అత్యంత ప్రమాదకరమైన రసాయనయానిక ఎరువులను వాడడం ద్వారా భూమి విషతుల్యమై సారవంతమైన భూమి నిక్షేపాలను నిస్సారవంతమై పండించే పంట కూడా విషతుల్యం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి సారవంతం అగుటకు అనేక రకాల సూక్ష్మజీవులు రైతుకు ఎంతగానో ఉపయోగకరమైనవి ఉన్నాయని అవి ఇప్పుడు కనుమరుగవడంతో భూమి విలువైన సారాన్ని కోల్పోయి పండించే పంట కూడా విషపూరితం కావడంతోనే అందరికి అన్నం పెట్టే రైతన్న కుడా అనారోగ్యం పాలవుతున్నారని నేటికి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలడానికి కూడా భూమి విషతుల్యం కావడమే కారణం అని అన్నారు. దీనికోసం రైతు సంక్షేమ సేవా సంఘం ద్వారా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని రైతులు అలవర్చుకోవాలని వాణిజ్య పంటలే కాకుండా అంతర పంటలు చిరు పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. ముఖ్యంగా లోకల్ పంటలకు ప్రాధాన్యతనిస్తూ హైబ్రిడ్ వంగడాలను తగ్గించాలని కోరారు. దీనితోపాటు వన సంరక్షణ,గో సంరక్షణ వంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాలలో నిర్వహించుటకు సంకల్పంతో ముందుకు వెళ్తామనితెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన పెద్ది వెంకటనారాయణ

◆ శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం ◆ గెలుపు ఓటములు సహజమని ◆ హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ



**భీమదేవరపల్లి,జనవరి 19 (జనంసాక్షి) :**భీమదేవరపల్లి మండలం ములకనూరుహై స్కూల్ మైదానంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ టోర్నమెంట్ లో విజేతలగా ముల్కనూర్ సీనియర్స్ టీమ్ గెలుపొందారు విన్నర్ టీంకి రూ, 10,016 రన్నర్ టీంకి రూ,5016 ప్రోత్సాహక బహుమతులు ఆదివారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీంక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు.నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శివ రెడ్డి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ యాదవ్, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, యూత్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్ ,కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ఎదులపురం తిరుపతి, గుడి కందుల రాజు మాడుగుల గోపి సమ్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం



**మంచిర్యాల ప్రతినిధి, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల మున్సిపాలిటీని కార్పోరేషన్‌గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ,డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటీపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకొండ బ్రహ్మోత్సవాల్లో పోలీసు సేవలు అద్వితీయం

◆ శాంతి యత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు ◆ 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ◆ సిఐ పులి రమేష్



భీమదేవరపల్లి,జనవరి19,(జనంసాక్షి)తెలంగాణలో ప్రసిద్ధి చెందిన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలలో పోలీసు సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝు, ఆదేశాల మేరకు కాజిపేట్ ఏసీపీ తిరుమల్ అధ్వర్యంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా జాతర వచ్చే అటువంటి భక్తులకు ములకనూరు,వంగర,ఎస్సైలు సాయిబాబు, దివ్య, దాదా పు 500 పోలీసు సిబ్బంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.ఆని తెలిపారు. పంచాయతీ రాజ్ విద్యుత్ వైద్య పలు శాఖలు సేవలు జాతరకు సహకరించారని అన్నారు.ముఖ్యంగా ప్రెస్ మిత్రులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి నిఘా సమాచారం మాకు అందించారు. దానితోపాటు జాతర విజయవంతం అయిందని అన్నారు.

## తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. గణేష్



**తొర్రూరు టౌన్ , జనవరి 19 (జనంసాక్షి) :**మానుకోట జిల్లా తొర్రూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా తౌటం గణేష్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2009 బ్యాచ్లో ఎస్సైగా ఎన్నికై తర్వాత ఇంటెలిజెన్స్ సీఐగా, మట్టవాడ, ఆత్మకూర్, సిసిఆర్ఎస్ వరంగల్, విజిలెన్స్ ఎలక్ట్రిసిటీలో పనిచేసినట్లు తెలిపారు.

# కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే



**లక్షెట్టిపేట, జనవరి 19 (జనంసాక్షి) :** లక్షెటీపేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు సురేఖ మునిసిపల్ కౌన్సిల్ ఐదు సంవత్సరాల పదవి కాలం ముగుసుండటంతో కౌన్సిలర్లు అందరిని సన్మానించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్ని పార్టీల కౌన్సిలర్లను కూడా ఈ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించి వారిని కూడా సన్మానించారు వారు మాట్లాడుతూ పదవీ ముగియడంతో ఇంకా బాధ్యత పెరుగుతుందని ప్రజల సమస్యలపై ఇంకా దృష్టి పెట్టి వారికి సేవ చేయాల్సిన అవసరం ప్రతి కార్యకర్తకు ఎంతైనా ఉందని ఇన్ని రోజులు పదవిలో ఉండి ప్రజల సమస్యలపై పోరాడిన నాయకులకు నేను వెన్నంటే ఉండి ఇక ముందు కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు ప్రతి కార్యకర్తకు తాను వెన్నంటే ఉంటానని మంచిర్యాల నియోజకవర్గంలో అన్ని జిల్లాల కంటే ముందు ఉంచే విధంగా తాను కూడా ప్రతి అభివృద్ధికి ముందుగానే ఉంటానని కార్యకర్తలు కూడా ముందుండాలని వారికి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే ప్రేమ సాగర రావు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి టిపిసిసి సభ్యులు నూకల రమేష్



**చెన్నూర్, జనవరి, 19 (జనంసాక్షి) :**మండలంలోని కిష్టంపేట గ్రామంలో గత మూడు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ జాడి రాజేందర్‌తో కలిసి నూకల రమేష్ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాలని ముఖ్య ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహించేందుకు బాల గణేష్ మండలి ముందుకు వచ్చి నిర్వహించడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఇలాంటి ఎన్నో రకాల క్రీడలను నిర్వహించడం వల్ల యువతలో చెడు అలవాట్లకు దూరం చేయడమే కాకుండా మానసికల్లో ఉల్లాసం శారీరక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ప్రతిభ కనబరిచే వారికి ఆర్థిక సహాయాన్ని నిరుపేద యువతకు అందించడంలో ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్ రావు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ మల్ల గౌడ్, నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ నయీమ్ మంచిర్యాల యూత్ ప్రెసిడెంట్ నరేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోదరి రాజబాబు, ఉపాధ్యక్షుడు జాడి ప్రేమ్చంద్, కాంగ్రెస్ నాయకుడు జనగామ శ్రీనివాస్ ,జాడి రజినీకాంత్ ,శేఖర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన గడ్డివాము



**కొత్తగూడ, జనవరి 19 (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని జంగమాని గూడెం గ్రామానికి చెందిన ఈక అశోక్ యెక్క పశువుల (దాన) గడ్డివాము అగ్నికి ఆహుతి సుమారు 20వేల రూపాయల గల వరిగడ్డి పూర్తిగా కాలిపోయిందని రైతు తెలిపారు. పశువుల కొట్టం కూడ ఉండడంతో కలప కూడా పూర్తిగా కాలిపోవడం జరిగిందని ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు

◆ పంచాయితీ అధికారి కల్పన



**పర్వతగిరి జనవరి 19 (జనంసాక్షి) :**రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి,జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. ఆదివారం దౌలత్నగర్లో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్తో కలిసి సర్వేని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాసులు, ఆర్ ఎ .కస్నా, ఏఈఓ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి విక్రమ్ పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ 50 మందితో నూతన బ్రాంచ్ కమిటీ

● బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య



**భూపాలపల్లి, జనవరి 19 (జనం సాక్షి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా టీబీజీకేస్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 50 మంది తొ కూడిన నూతన బ్రాంచ్ కమిటీని ప్రకటించారు. వారితో పాటు కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు సదానందం కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు బ్రాంచ్ కార్యదర్శులు భాషణపెల్లి కుమార్, జి రాంచందర్ , వెంకట్రాజ్యం, బి నరేందర్ అలాగే మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గా చీకటి వంశి నీ నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ నాయకులు వివిధ గనుల ఫిట్ సెక్రటరీలు నరేష్ నేత, రాజేందర్ , బద్దెల వంశీ , నాయకులు రవితేజ, టీ తిరుపతి, బి కిషన్ నాయక్ , రమణారెడ్డి, కన్నా త్రివేది, వనం అనిల్ లింగాల ప్రవీణ్ హాజరైనట్లు ఏరియా అధికార ప్రతినిధి సుంకరి గోవర్ధన్ తెలిపారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా సగర (ఉప్పర) సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

● అధ్యక్షుడుగా దేవునూరి చంద్రమౌళి



**భూపాలపల్లి, జనవరి 19 (జనం సాక్షి):** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా సగర ఉప్పర సంఘం జిల్లా కమిటీని ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర)సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా దేవునురి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి ఆయిలి మారుతి, కోశాధికారిగా పోలంపల్లి సుధాకర్, గౌరవ అధ్యక్షుడుగా ఎంజాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కొడుపాక సత్య కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుల కవిత, కోశాధికారిగా ఎంజాల రాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన బాధ్యతలను సగర ఉప్పర జాతి కోసం నిరంతరం కష్టపడి ముందుకు తీసుకువెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర సంఘం కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మార్క రమేష్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, మరియు కాని గంటి శ్రీనివాస్, కొడిపాక సదానందం, మంగ నూరి రఘు, భూపాలపల్లి జిల్లా హడహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ళ కుమారస్వామి, ఎంజాల రాజన్న,అనిశెట్టి శ్రీధర్ జిల్లాలోని అన్ని మండల గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జనవరి 19 (జనం సాక్షి):** జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు విచారణ ప్రక్రియలో జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వాములైనందున 20వ తేదిన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ, 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

● అందజేసిన బిజేపి రాష్ట్ర నాయకులు




**మహదేవపూర్: జనవరి 19 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు మంతిని రాజేందర్ స్మారకర్థం. ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడా రంగంలో విజయం సాధించిన క్రీడాకారులకు ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి. 20వేల రూపాయలు బిజెపి పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి. చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా రెండో బహుమతి 10 వేల రూపాయలను బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ చేతుల మీద అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని యువకులు చదువుతోపాటు క్రీడల్లో ఇంకాముందు ముందు మండల స్థాయినుండి జిల్లా. రాష్ట్ర స్థాయివరకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో మహదేవపూర్ బిజెపి మండల అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్ .మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీధర్.సిరిపురం శ్రీమన్నారాయణ. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వరరావు. బిజెపి నాయకులు, కన్నెబోయిన ఐలయ్యకు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

● లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, జనవరి 19 (జనం సాక్షి ):** పేద నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో గల పలువురు లబ్ధిదారులకు 32 చెక్కులు కాగా వాటి విలువ రూ. 8,04,500/-విలువైన చెక్కులను ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిల ఆదుకుంటుందని తెలిపారు. మానవత దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సవినియోగం చేసుకోవాలని సూచించారు.




## టీబీజీకేస్ భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి గా సుంకరి గోవర్ధన్ నియామకం

**భూపాలపల్లి, జనవరి 19 (జనం సాక్షి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజీరెడ్డి ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధిగా కెటికె - 6 ఇంక్లైన్ లో విధులు నిర్వర్తిస్తున్న సుంకరి గోవర్ధన్ నీ నియమించారు ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బ్రాంచ్ ఉపాధ్యక్షులుకు కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు సదానందం జాయింట్ సెక్రటరీ రత్నం అవినాశ్, కేంద్ర ఆర్గనైజ్ సెక్రటరీ దేవరకొండ మధు గార్లకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.